


# పెద్దపాత్ర

మంగళవాద్యాలు మోగుతున్నాయి. భవితవ్యపు బ్రతుకు ప్రతిబింబాల వచ్చని తోరణాలు పందిరిలో వేలాడుతున్నాయి! ముందు దాంపత్యంలో శృంగారం రంగుల్ని దిద్దుకుంటూంది. రంగురంగుల కాగితాలు గాలికి రెపరెప లాడుతున్నాయి! బ్రతుకుబాటలో ఎవరో మలుపు తిరుగుతున్నారు! జనమంతా హడావిడిగా తిరుగుతున్నారు!

ఆ పందిరికింద ఓ పక్క ఆహూతులు కూర్చునేందుకు ఏర్పాటుచేసిన పెద్ద బల్లమీద వెంకటరమణయ్య ఆసీనుడయ్యాడు. ఆయన కొకపక్క ఉత్సాహము! మరొపక్క అవ్యక్తమైన నిరుత్సాహము!

'నాశము లేని భగవంతుడు నశించే లోకాన్ని సృష్టించాడు! రూపములేని భగవంతుడు మానవునికి రూపాన్నిచ్చాడు! నిత్యమైనవాడు అనిత్యాన్ని రూపొందించాడు! నిర్దేశింప నంవికానివాడు తాను ప్రపంచాన్నే నిర్దేశించాడు!

అనిర్వచనీయమైన అనంతం ఆయన!'

నిరుత్సాహాన్ని అధిగమించటానికి బ్రతుక్కి వేదాంతాన్ని జోడించి తృప్తిగా నవ్వగలడు వెంకటరమణయ్యగారు.

'భగవానుడు నిర్దేశించినట్లే జగమంతా నడుస్తుంది.

ఆయన ఎరుకలేనిదే చీమ కదులుతుందా!'

నిట్టూర్చాడు వెంకటరమణయ్య!

* * *

పెళ్ళికూతురు నలంకరించే హైమ చిరునవ్వు నవ్వింది!

"నాకు విచారంగా ఉందక్కా!" పెళ్లికుమార్తె సువర్చల అంది!

"ఛ! తప్పుకదూ!అలాంటి మాటలు అనకూడదు." తల నిమురుతూ అంది హైమ!

'కాలం అమృతంలాంటిది! అది అందరికీ కలిసి వస్తుంది! అంతదాకా ఆగాలిమరి!

చిన్ననాడు కఠినమైన కాకమ్మ ముక్కుపోటులను తిన్న కోయిలమ్మ కన్నీరు కార్చి కళ్ళు తేలవేసిందా? తన కాలమైన వసంతకాలం రాగానే ఉరకలెత్తే బలోత్సాహాన్ని పుంజుకొని మనోహరమైన ప్రకృతిలో పరవశిస్తూ పాటలు పాడింది!

భిన్నరుచుల లోకం ఎన్నైనా అనుకుంటుంది! అందుకు విచారం దేనికి?'

తృప్తిగా నిట్టూర్చింది హైమ!

"ఇంకా అలంకరణ కాలేదూ?" అంటూ లోపలికి వచ్చిన శేషాద్రిగారు హైమను అదోలా చూశాడు!

"అయిపోయింది, చిననాన్నా! తీసుకువెళ్ళ, రవా!" పక్క స్నేహితురాలికి పురమాయించి ఒక దరికి తప్పుకుంది హైమ.

పెళ్లికూతురు బరువుగా అడుగులు వేసుకుంటూ బయటికి పోయింది!

"ఇలా జరుగుతుందనుకోలేదమ్మా!" అని ఇంకేదో చెప్పబోయిన శేషాద్రిని అడ్డుకుని, "అలా అనకండి, చిననాన్నా. ఇందులో తప్పేముంది! విచారించవలిసిన పనిమాత్ర మేముంది?"అంది హైమ!

శేషాద్రి తల వంచుకొని బయటికి పోయాడు!

* * *

శృంగారాన్ని బ్రతుక్కి సింగారించుకొనే దిన మది! బంగారం బ్రతుకులో నూతనోత్సాహం పొంగులు వారే దిన మది!

సువర్చల చక్కగా అలంకరించబడింది!

సువర్చల జడలోని తెల్లని మల్లెపూలు అలంకరించే హైమ చిరునవ్వు నవ్వినప్పుడు కనిపించిన పలువరసతో పకపకమన్నాయి! సువర్చల ధరించిన అతి తెల్లని చీరె మాలిన్యంలేని హైమ మనసుతో తెలియని మంతనా లాడింది!

సువర్చల తల కిందికి దించుకుంది!

హైమ దించిన తలను బలవంతంగా పైకెత్తింది!

కన్నీటిబిందువులు చెక్కిళ్లమీద దీపంకాంతిలో తళుక్కుమన్నాయి!

"ఏడుస్తున్నావా? తప్పుకదూ! ఇలా నువ్వేడిస్తే నే నిక్కడుండను! అయినా ఏం ముంచుకుపోయిందని?" ఓదార్చింది హైమ!

సువర్చల అక్క ఒడిలో తల దాచుకొని వస్తున్న దుఃఖాన్ని దిగమింగింది!

"యౌవనం ఆశాకుసుమాలు వికసించి పరిమళాన్ని ప్రసాదించే రోజు, తీరిక సమయాల్లో కన్న కలలు ఫలించడానికి వచ్చే రోజు, గతవయస్సు నడిచి చేరుకున్న గమ్యస్థలం రోజు ... ఏడుస్తావేం, సువర్చలా! వెళ్లిరా!" అంది హైమ. తనకు తెలుసు సువర్చల తన కోసం కాదు కన్నీరు పెట్టిందని!

తన కోసమని!

"ఏమిటక్కా ఇది! ఈ తెల్లచీరె, మల్లెపూలు నీ వంటిమీద చూసి, నీ బుగ్గలమీద నునుసిగ్గును పూసి, నీ చుట్టూ తిరుగుతూ పాటలు పాడవలిసిన నేను, నీ కంటే ముందుగా జీవితంలో ఎందుకు ప్రవేశిస్తున్నాను?"

"తప్పు, చెల్లాయి! ప్రతి పనికీ వెనకా ముందూ ఉంటుంది! క్రమబద్ధంలో నడిచేది జీవితమే కాదు! కన్నీరు తుడుచుకో ..." తానే కన్నీళ్లు తుడిచి, సువర్చలను నవ్వించి శోభనంగదిలోనికి పంపింది హైమ!

**వెంకటరమణయ్య, శేషాద్రి అన్నదమ్ములు. జీవితంలో ఏమీ నేర్వని వెంకటరమణయ్య ఏమీ [illegible] ఉండిపోయాడు! అన్నీ నేర్చిన శేషాద్రి [illegible]**


# హిమానీ స్నో

## నినాదపు పోటీ ఫలితములు...




**హిమానీ ప్రైవేట్ లిమిటెడ్ మానేజిమెంటువారు జడ్జిల పానెల్‌చే విజేతలుగ నిర్ణయింపబడిన మొదటి ముగ్గురు పోటీదార్ల పేర్లను ఆయా డీలర్ల పేర్లు, బహుమతులతోపాటు దిగువ ప్రకటింప సంతసించుచున్నారు.**

| | |
|---|---|
| **1. శ్రీమతి రాజలక్ష్మి భట్టాచార్య,** 19/2, పర్మర్ రోడ్డు, పో. ఆ. భద్రకాళి, జిల్లా:— హుగ్లీ, పశ్చిమ బెంగాల్. | మొదటి బహుమతి:- ఒక ఆల్విన్ రెఫ్రిజిరేటర్ |
| డీలర్ : మెస్సర్స్. కమలా భాండార్, పి-4, హౌరాబ్రిడ్జి అప్రోచ్ రోడ్డు, రూమ్ నం. 62ఏ, నంద్‌రాం మార్కెట్, కలకత్తా—1. | లకీ డీలర్ మొదటి బహుమతి :- రు. 200—00 పై. |
| **2. శ్రీ సి. యి. నలివన్,** డ్రైవర్, ఈశాన్యరైల్వే, బంగళా నం. 64, సోనేపూర్ జంక్షన్ ( బీహార్ ). | రెండవ బహుమతి :- ఒక గోద్రెజ్ ఉక్కు అలమార |
| డీలర్ : మెస్సర్స్. పోదర్ అండ్ కంపెనీ, మంగళ్‌బజార్, పో. ఆ. కటిహార్, ( పూర్ణియా ), బీహార్. | లకీ డీలర్ రెండవ బహుమతి :- రు. 100—00 పై. |
| **3. శ్రీ రుచి రంజన్ సేన్,** 1, కిరణ్ శంకర్ రాయ్ రోడ్డు, W.B.S.E.B. ( 7వ అంతస్తు ), కలకత్తా—1. | మూడవబహుమతి :- ఒక ఉషా ( డీలక్స్ ) కుట్టు మెషీను |
| డీలర్: మెస్సర్స్. కమలా ఏజన్సీ, 356/2, అప్పర్ చిట్పూర్ రోడ్డు, కలకత్తా—6. | లకీ డీలర్ మూడవ బహుమతి :- రు. 50—00 పై. |

**50 ఇతర కన్సలేషన్ బహుమతులు గెలుపొందినవారు, ఆయా లకీ డీలర్లు విడివిడిగ పోస్టుద్వారా తెలియబరచబడుచున్నారు.**

**ఈ అవకాశమును పురస్కరించుకొని మానేజిమెంటువారు ఈ పోటీలో దయతో పాల్గొనిన హిమానీ స్నో వాడకము దార్లెల్లరకు తమ ధన్యవాదములు తెల్పుచున్నారు.**

Progressive/Himani-42

పిత్రార్జితాలయిన స్థిరచరాస్తుల్ని సమంగా పంచుకొంటే ఎకరం మాగాణి, ఒక దున్నపోతు, ఒక బండిచక్రము తప్ప ఏమీ మిగలలేదు!

తరవాత శేషాద్రి యుక్తిపరుడు, దానికి తగ్గ శక్తిపరుడు అవటంచేత గ్రామవ్యవహారాల్లో ప్రయివేటు చేయటం, నోట్లు, దస్తావేజులు, పొలాల మార్పిడి, కోర్టుల్లో వ్యవహారాలు—ఏటి చుట్టూ తిరిగే వ్యక్తుల చుట్టూ తిరుగుతూ నాలుగు రాళ్లు సంపాదించి, ఎకరానికి ఎకరాన్ని కలుపుతూ ఆస్తిని పదిరెట్లు చేసుకున్నాడు! తరవాత ఆ పొలం అంతా అమ్మి తన గ్రామానికి ఇరవై మైళ్ల దూరంలో చౌకగా రెట్టింపు పొలం బేరానికి వచ్చిందనగానే అక్కడికి పోయి, కొని, ఆ గ్రామంలోనే స్థిరపడ్డాడు!

ఈ లోపుగా వెంకటరమణయ్యకు ఆస్తి పెరగక పోయినా పిల్లలు మాత్రం పెరిగారు!

వెంకటరమణయ్యకు ఉన్న ఇద్దరూ ఆడపిల్లలవటం చేత చిన్నదైన సువర్చలను దత్తుకు తీసుకున్నాడు శేషాద్రి! వెంకటరమణయ్య దగ్గిర హైమ, శేషాద్రి దగ్గిర సువర్చల పెరిగి పెద్దవారయ్యారు. పెళ్లీడుకి వచ్చారు! వెంకటరమణయ్య హైమను స్కూలుఫైనల్ వరకూ చదివించి మాన్పించాడు! సువర్చల మాత్రం కాలేజీచదువులో ప్రవేశించింది! ఈలోగా ఇంజనీరింగ్ చదివే మంచి సంబంధం ఒకటి శేషాద్రికళ్ల పడింది!

సువర్చల తనకు పెళ్లి వద్దంటున్నా శేషాద్రి వినలేదు! అక్కకు పెళ్లి కాకుండా నాకేమిటని గట్టిగా చెప్పింది! అయినా శేషాద్రి ఆ ట్టే పట్టించుకో లేదు! తాను సువర్చలను దత్తుకు తీసుకున్నాడు! అయినప్పుడు సువర్చల తన బిడ్డ! ఇంకా అన్నగారితో పనేముంది? తన బిడ్డకు తన ఇష్టం వచ్చినప్పుడు పెళ్లి చేసుకుంటాడు. మధ్య హైమకు అయ్యేవరకూ ఆగాలనే షరతు ఎక్కడిది? తన అన్న సరిగా కట్నాలు ఇవ్వలేడు! సరి అయిన సంబంధమూ అంత త్వరగా రాదు! కారణంగా ఆలస్యంగా వివాహం కావచ్చు! అందుకు తానెందుకు ఆలస్యం చేయాలి? ఈ రోజు కనిపించిన సంబంధం రేపు రాకపోవచ్చు! కాళ్లదగ్గిరదాన్ని వదులుకుంటే ముందు కాశీకి పోయినా అలాంటిది దొరకదు! పెళ్లిళ్ల విషయంలో మంచి అనుకున్నవాడు ఎంత తొందరపడితే అంత మంచిది!

ఆ నిర్ణయంతోనే శేషాద్రి సువర్చలకు పెళ్లి నిశ్చయించాడు! వివాహం ముగించాడు!

చిన్నకూతురుని అదృష్టం వరించిందన్న ఆనందం కన్నా పెద్దదానికి పెళ్లి చేయలేకపోయాననే అన్న విచారం వెంకటరమణయ్యను కొద్దిగా వేధించింది!

'సర్వాంతర్యామి ఆయనకు మాత్రం తెలీదూ! జరగవలసిందే జరుగుతుంది' అనుకున్నాడు.

* * *

కాలచక్రం ఎవరికోసమూ ఆగదన్నట్లు సంవత్సరానికి పైగా గడిచింది, సువర్చలకు పెళ్లి అయి. ఆ దినం శేషాద్రినుండి వెంకటరమణయ్యకు ఒక ఉత్తరం వచ్చింది!

''సువర్చలకు సీమంతం! అంతా రావా''లని ఆ ఉత్తరం సారాంశం.

వెంకటరమణయ్యకు ఎక్కడలేని ఆనందం కలిగింది. హైమ ముసిముసి నవ్వులు నవ్వుకుంది! తన చెల్లి సువర్చల తల్లి కాబోతూంది!

**ఏ వయసులో తీరవలసిన ముచ్చట ఆ వయసులో తీరాలి. అది తీరాలనే తపన ఉండి, తీరే మార్గం లేకపోతే! ఇల్లాలు కావడం, తల్లి కావడం తన లక్ష్యంగా భావించిన యువతికి అవి తీరని కోర్కెలైతే జీవితం సమాప్తమైనట్లే. ఒకరి సుఖసంతోషాలతో తనని పోల్చుకోవడం స్త్రీకి సహజం.**

తీయని దాంపత్య ప్రణయఫలాన్ని చేతుల్లోకి తీసుకోబోతుంది! చిన్నారిపాప చిలిపిగా ఏడ్చినపుడు కన్నకడుపు తీపిదనం కదిలి జోలగా వెలువడే కమనీయ రాగాన్ని ఆలపించబోతుంది!

తన చెల్లి సువర్చల జీవితం నిండుదనాన్ని అనుభవిస్తుంది! ఆనందబాష్పాలు రాలాయి హైమకు.

''అమ్మా! వెళదామా?'' అన్న వెంకటరమణయ్య ప్రశ్నకు గతుక్కుమన్న హైమ సమాధానం ఇవ్వలేదు!

''ఏమమ్మా! పలకవేం?'' మరలా వెంకటరమణయ్య ప్రశ్న.

''మీరు వెళ్లిరండి, నాన్నా!'' హైమ సమాధానానికి ఆయన మరలా మాట్లాడలేదు!

ఒకవేళ వెళ్లినా ఆ వాతావరణంలో తన దొక ప్రత్యేక పాత్ర! అంతా తనవంక విచిత్రంగా చూస్తారు! సానుభూతి ప్రకటిస్తారు! పెదవి విరుస్తారు! తన కేదో అన్యాయం జరిగిందని నొచ్చుకుంటారు!

సువర్చల సరేసరి!

అక్కకు కాలం అన్యాయం చేసిందని, తాను చెల్లిగా పుట్టినా ముందుగానే అక్క అనుభవించవలసిన బ్రతుకు తీయదనాన్ని అనుభవిస్తున్నానని ఎక్కడలేని ఎవారాన్ని పొందుతుంది! ఆ పరిస్థితుల్లో తాను భయం భయంగా తిరగాలి!

సీమంతంనాడు పోయేకన్నా విడిగా మంచిరోజు వెళ్లి చెల్లిని ఆశీర్వదించి రావాలి!

ఆ ఉద్దేశ్యంతోనే నాన్న వెళదామన్నా హైమ మాట్లాడలేదు!

* * *

కాలం గతులు తప్పింది!

వసంతకాలంలో వేడిగాలి వీచి కోయిలమ్మ కంఠ స్వరంలో కమ్మదనం కరువయింది! ముందుగా వీచిన చల్లని పిల్లవాయువులకు మేను మరిచి తన కాల మనుకొని తొందరపడి విరబూచిన పూలపొద వెలవెల బోయింది!

కాలం కర్కశత్వానికి ప్రకృతి కన్నీరు పెట్టింది!

వికసించిన మొగ్గ ఏమిటీ విపరీతమనుకుంది! విరబూచిన, మృదువయిన రెక్కల్లోని వేడిని తట్టు కోలేక చల్లదనం రాదా అని తల్లడిల్లి పోయింది!

తా నెందుకు విచ్చుకున్నట్లు? అర్థం కాలేదు! వేడి నిట్టూర్పులు విడిచే పొదరింటి తల్లి దానికేం సమాధానం చెప్పింది?

**బొల్లిముంత నాగేశ్వరరావు**

ఇంటిముందరి పూపొద వాడిపోవటం చూసి విచారించిన హైమ, పాదు చేసి నీరు పోసింది! 'పొదమీది పూలు విరబూచికూడా అలా ఉన్నాయేం?' అనుకుంది!

విరబూచికూడా తెల్లదనం లేని, విరబూచికూడా వికాసం లేని, విరబూచికూడా పరిమళం లేని పూవులను ఆ సాయంత్రం జడలో తురిమింది హైమ!

పోస్టుమాన్ ఉత్తరం తెచ్చి ఇచ్చాడు! సువర్చల కొడుక్కి అన్నప్రాసన చేస్తున్నారట. తమ నందరినీ రమ్మని వ్రాశాడు బాబాయి!

'బుజ్జిగాడు! బంతిలాగా ఉన్నాడు. చిన్నారి చేతులు ఊపుకుంటూ అన్నం తినబోతున్నాడు రేపు.' నవ్వుకుంది హైమ!

'బుజ్జిగాడు! తాను ప్రపంచ భాగ్యానికి భాగస్వామి ననీ, భావికాలానికి వారసుణ్ణనీ బోసినవ్వులు చిందిస్తూ చెపుతాడు రేపు! ఆ నవ్వు వెలుగుల్లోని ప్రశాంతత అనుభవించే అదృష్టం తన చెల్లికైనా దక్కినందుకు హైమ నిండుగా నిట్టూర్చింది!

నాన్న కాలికి బలపం కట్టుకు తిరుగుతున్నాడు తన వివాహం కోసం! ఏదీ కలిసిరావటం లేదు! సువర్చలకు పెళ్లి అయిన దగ్గిరనుండీ మరీ ఆయన ఆరాటం ఎక్కువ అయింది!

హైమకు లోకమంతా వింతగా కనిపించింది! క్రమం తప్పిన జీవితాల్ని గురించి అంతా సానుభూతి చూపిస్తారు! కథలు వ్రాస్తారు! అన్యాయం జరిగిందని ఎలుగెత్తి చాటుతారు! కానీ ఆ బ్రతుకుల్ని ఆదరించి అభిమానించే వారు కనిపించరు!

ఆశయానికీ, ఆచరణకూ అనుబంధమే కనిపించదు!

విపరీతమైన భావాలు తిరిగి హైమకు అప్పుడప్పుడు తలం బరువెక్కేది! ఏమీ తోచేది కాదు! చల్లగాలి కోసం ఇంట్లోనుండి బయటికి వచ్చేది! విషయాన్ని మరిచిపోవటానికి ఏదో ఒక పనిని కల్పించుకొనేది! పూపొద చుట్టూ తిరిగేది! అనుకోకుండా మొగ్గలు తుంచేది! ఆ మొగ్గలవంక విచిత్రంగా చూసి, వాటిని తుంచినందుకు నొచ్చుకొనేది! చిన్నగా తనలో తాను నవ్వుకొనేది!

హైమలో వెనకటి ఉత్సాహం, చురుకుదనం తగ్గిందని వెంకటరమణయ్య అనేకసార్లు అనుకున్నాడు! ఇదివరకు హైమను చూసినవాడు అప్పుడు ఒక విధమైన ఆనందాన్ని పొందేవాడు తాను! కానీ నేడు హైమను చూసి ఏదో గుర్తుకు తెచ్చుకుని విచారాన్ని పొందుతున్నాడు!

బ్రతుకులో ఒకనాడు సమస్యల్ని పరిష్కరించేన హైమ, ఈ నాడు తనకు సమస్యగా తయారైనందుకు వెంకటరమణయ్య చాటుగా అనేకసార్లు కన్నీరు కార్చాడు!

గులాబీలు తొంగి చూడవలసిన హైమ చెక్కిళ్ల మీద పాలిన తెల్లదనం కనిపించింది! పరవళ్లు తొక్కవలసిన వయసులో పెద్దరికం ఛాయలు స్ఫురించాయి! వెంకటరమణయ్యకు ఆత్రత ఎక్కువయింది! హైమకు త్వరగా పెళ్లి చేయాలి! ఏకాలం ముచ్చట ఆ కాలంలోనే తీరాలి! త్వరగా చెయ్యాలి!

తొందరపడి ఏం చెయ్యాలి? ఈ తొందర ఈ నాడు తాను కొత్తగా పడుతున్నది కాదు! నాలుగైదు సంవత్స

ఇక్ష్వాకుల నాటి ప్రేమలెటువంటివి? భామలెటువంటి వారు? ఏ రాణి ప్రేమ పురాణంలో ఏ కేటుకు ఉండేది? అసలు ఇంతకూ ఈ 'చందవోలు రాణి' ఎవరు? ఆమెనూ, ఆంధ్ర దేశాన్ని ఏలిన మహారాజు వృత్తాంతం ఎట్టిది? పగలూ వగలూ చెలరేగి కలలో దేవుడు ఇలలో దేవర కనిపించినప్పుడు సరోజ ఆలోచన ఆలోచన ఏమిటి? అపరాధ పరిశోధక శృంగార రస ప్రధాన నవలామణి 'చందవోలు రాణి' కళాప్రపూర్ణ విశ్వనాథ సత్యనారాయణ రచన చదవండి!

వర్ణాలంకృత బాపు త్రివర్ణ ముఖచిత్రం

వెల రూ. 8·00

ప్రతులకు : సుందర ప్రచురణలు
రామచంద్రరావు రోడ్డు .. విజయవాడ-2



పంటలలో ఏరి తెచ్చినది — అందువలనే మీకు మంచి కాఫీ దొరుకుచున్నది. నిస్సందేహంగా

స్లేన్స్

Slanes




స్టేన్‌కఫే
(ప్యూర్ యిన్‌స్టెంట్ కాఫీ)




స్టేన్‌కఫే ఫ్రెంచ్
(కాంటినెంటల్ రుచితో కూడిన యిన్‌స్టెంట్ కాఫీ)



తయారుచేయువారు :
ది యునైటెడ్ కాఫీ సప్లయి కొ. లిడ్.
కోయంబత్తూరు


రాలనుండి వెడుతున్నాడు! ధరితం కనిపించటం లేదు!

చనిపోయి ఏ లోకానుంచో కాంచుమ్మ!

బ్రతికి ఉంటే హైమను గురించి ఎంత ఆందోళన అనుభవించేదో?

ఆలోచిస్తూ కూర్చుంటే హైమ పిలిచేవరకూ అలాగే ఉండిపోయేవాడు వెంకటరమణయ్య!

* * *

హైమకు జ్వరం వచ్చింది!

సువర్చల చూడటానికై వచ్చింది!

బుజ్జిగాడు నడుస్తున్నాడు! 'అమ్మ', 'తాత', 'నాన్న' అంటున్నాడు!

అంతలావు జ్వరంలోను బుజ్జిగాడిని చూసి హైమ ముచ్చటపడింది!

"అక్కా! వీడికి మాటలన్నీ వచ్చు! ఏది నేర్పితే అదే అంటాడు!" అంటూ బుజ్జిగాడి వైపు తిరిగి సువర్చల, "బాబూ, అమ్మను పిలు! 'పెద్దమ్మ' అను" అంది!

వాడు చేతులు ఊపుకుంటూ "పెద్దమ్మ" అన్నాడు!

హైమ తనను పెద్దమ్మ అన్నందుకు చిరునవ్వు నవ్వుకుంది!

వెంటనే మనస్సులో ఒక విధమైన విచారాన్ని పొందింది!

తాను పెద్దమ్మ! పెళ్ళికాని పెద్దమ్మ! యౌవనాన్ని పోగొట్టుకున్న పెద్దమ్మ! బ్రతుకుబాటలో నిరాశ మిగిలిన పెద్దమ్మ! పేదరాలు పెద్దమ్మ!

కన్నీళ్ళు తిరిగాయి హైమకు! సువర్చలకు కనిపించకుండా ఒక దరికి తిరిగి తుడిచివేసుకుంది!

"మాతృత్వంలేని పెద్దమ్మ"; "అమ్మకాని అమ్మ." నవ్వుకుంది హైమ!

తనను లోకమంతా అనాదరం చేసినా బుజ్జిగాడు మాత్రం "పెద్దమ్మ" అన్నాడు!

"సువర్చలా! బాబు నిక్కడ వదిలి వెళతావా? కాలం గడవని నేను బాబుతో కాలం గడుపుతాను." ఆప్యాయంగా అడిగింది హైమ!

"వారిని కనుక్కోవాలక్కా! బాబుని చూడందే ఆయనకు క్షణం తోచదు! ఆయన్ని నేను ఎలాగైనా ఒప్పుకునేట్టు చేస్తానులే, అక్కా" అంది

హైమకు ఏదో ఆత్మీయత దెబ్బ తిన్నట్టయింది! వెంటనే, "వద్దమ్మా, వద్దు! నేను మాటవరసకు అలా అడిగానుగాని, బాబు లేకుంటే మాత్రం మా కేమి తోస్తుంది!" అని పెల్లుబికే దుఃఖాన్ని దిగమింగింది హైమ!

విపరీతమైన ఆలోచనకి తల బరువెక్కింది! జ్వరంలో ఏదో వింత అనుభూతి, తెలియని మగత ఆవరించింది! చల్లగా కళ్ళు మూసింది హైమ!

సువర్చల ఆత్రంగా "అక్కా" అంది!

హైమ పలకలేదు!

వెంకటరమణయ్య హైమను పెద్దగా పిలిచాడు!

హైమ పలకలేదు!

బుజ్జిగాడు "పెద్దమ్మా" అన్నాడు!

హైమ పలకలేదు!

పలకని హైమ అందరి స్వరాల్లోను ఒక్కసారి పలికింది!

వెంకటరమణయ్య కన్నీరు కార్చలేదు!

హైమ బ్రతికి ఉండగానే ఆయన కార్చిన కన్నీరు హైమ చనిపోయిన తరవాత మరి మిగలలేదు. ★